# డిసెంబరు 12, 13 రెండు రోజుల సమ్మె జయప్రదం చేయండి!

## డిమాండ్స్

1. **1.1.2017 నుండి 15 శాతం ఫిట్‌మెంటుతో వేతన సవరణ చేయాలి. అలవెన్సులు రివైజ్ చేయాలి. 2వ పిఆర్‌సిలో వదిలివేయబడిన సమస్యలు పరిష్కరించాలి.**
2. **బిఎస్ఎన్ఎల్ సబ్సిడియరి టవర్ కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించాలి.**

నికర నష్టాలను తగ్గించుకుంటూ, నిర్వహణ లాభాలను పెంచుకుంటూ, 2018-19 నాటికి నికర లాభాలు వచ్చే దశకు చేరుకుంటూ, మాకు పోటీ బిఎస్ఎన్ఎల్ మాత్రమేనని రిలయన్స్ జియో అధినేత చెప్పక తప్పని స్థితికి ఎదుగుతూ, ప్రభుత్వము సహకరిస్తే మరింత ఎదిగే దశకు చేరుకున్న బిఎస్ఎన్ఎల్‌ను దెబ్బతీసే పనిలో కేంద్ర ప్రభుత్వము వున్నది. ఇందులో భాగముగానే బిఎస్ఎన్ఎల్‌కు గల 65 వేల సెల్ టవర్సును విడగొట్టి ఒక సబ్సిడియరి టవర్ కంపెనీ ఏర్పాటుకు తద్వారా బిఎస్ఎన్ఎల్ విభజనకు నిర్ణయించింది. దీని వలన టవర్ కంపెనీ మరియు బిఎస్ఎన్ఎల్ రెండూ నష్టాల పాలవుతాయి. ప్రైవేటుపరం చేసేందుకే ఈ ఏర్పాటు.

వరుసగా 3 సంవత్సరాలు నికర నష్టాలలో వున్న ప్రభుత్వ రంగ సంస్థలను 'ఇన్సిపియంట్ సిక్' (జబ్బు ప్రారంభం కాబోతున్న కంపెనీ) కంపెనీగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వము 2015 అక్టోబరు 29న ఆర్డరు ఇచ్చింది. ఈ ఆర్డరు ప్రకారం బిఎస్ఎన్ఎల్‌ను ఇన్సిపియంట్ సిక్ కంపెనీగా డిఓటి నిర్ధారించింది. బాగుచేసే పేరుతో ఉద్యోగుల సంఖ్య తగ్గించాలని అందుకు విఆర్ఎస్ లేదా రిటైర్‌మెంటు వయసు 58 సంవత్సరాలకు తగ్గింపు అమలుచేయాలని బిఎస్ఎన్ఎల్‌ను కోరింది. మేనేజిమెంటు గనుక ఈ విషయంలో ముందుకుపోతే అందుకు వ్యతిరేకముగా ఐక్యముగా పోరాడాల్సిన అవసరం వున్నది. ఎంటిఎన్ఎల్ లో అనేకసార్లు విఆర్ఎస్ అమలు జరిగినప్పటికి నష్టాలు పెరుగుతున్నాయి. కాబట్టి ఉద్యోగుల తగ్గింపు పరిష్కారం కాదు.

నష్టాలలో వున్న ప్రభుత్వరంగ సంస్థలలో వేతన సవరణ లేదని 3.8.2017న డిపిఈ ఇచ్చిన ఆర్డరు ద్వారా ప్రభుత్వము ప్రకటించింది. నష్టాలలో వున్న బిఎస్ఎన్ఎల్‌కు కూడా ఇది వర్తిస్తుందని డిఓటి అంటున్నది. కానీ బిఎస్ఎన్ఎల్ బోర్డు 15 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో వేతన సవరణ జరపాలని, అందుకు అదనముగా అవసరమయ్యే వనరులను తాము సమీకరించుకోగలమని తీర్మానించి ప్రభుత్వ ఆమోదం కోసం డిఓటికి పంపించింది. డిఓటి ఇందుకు అనుకూలముగా ఒక ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గంకు పంపించి దాని ఆమోదం పొందితే వేతన సవరణ జరుగుతుంది. కానీ ఇటువంటి ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గానికి పంపించేందుకు డిఓటి అనుకూలముగా లేదు. సంస్థ విభజన, ఉద్యోగుల తగ్గింపు, వేతన సవరణ నిరాకరణకి అనుకూలముగా వ్యవహరిస్తున్నది.

ఆర్థిక పరిస్థితి సరిగా లేని బిఎస్ఎన్ఎల్ వద్ద వేతన సవరణకు డబ్బులెక్కడినుండి వస్తాయని, ప్రభుత్వము కూడా సహకరించే పరిస్థితిలో లేదని కమ్యూనికేషన్సు మంత్రి అన్నారు. కానీ ప్రైవేటు టెలికాం కంపెనీలకు రాయితీలివ్వటానికి మాత్రం ప్రభుత్వం వద్ద డబ్బులుంటాయి. నష్టాలలో వున్నాయని చెప్పి ప్రైవేటు టెలికాం కంపెనీలను ఉద్ధరించేందుకు ఒక కమిటీని నియమించి ఆ కమిటీ ఇచ్చిన సిఫార్సుల ప్రకారం వాటికి రాయితీలిచ్చేందుకు ప్రభుత్వము సంసిద్ధమవుతున్నది. కార్పొరేట్ కంపెనీలకు లక్ష కోట్ల పైగా ఋణ మాఫీ చేసి, వాటి ప్రయోజనాల కోసం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మటం, కార్మిక హక్కులు రద్దు చేయటం, సెంటిమెంట్లు రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతని విచ్ఛిన్నం చేసేందుకు పూనుకుంటున్న దుష్ట శక్తులను ప్రోత్సహించటం తదితర వినాశకర విధానాలను ప్రభుత్వము అమలు చేస్తున్నది.

ఈ వినాశకర విధానాలను త్రిప్పికొట్టి దేశ ప్రయోజనాలకు కీలకమయిన బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకునేందుకు, వేతన సవరణ సాధించేందుకు సమైక్యముగా పోరాడాలని బిఎస్ఎన్ఎల్‌లో అన్ని యూనియన్లు, అసోసియేషన్లు నిర్ణయించాయి. పై డిమాండ్ల కోసం 2017 డిసెంబరు 12, 13 తేదీలలో 2 రోజులు సమ్మె చేయాలని పిలుపునిచ్చాయి. ఈ రెండు రోజుల సమ్మెలో ఉద్యోగులు, అధికారులు అందరూ నాటికి నూరు శాతం సమైక్యముగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**బి.ఎస్.ఎన్.ఎల్. అన్ని యూనియన్లు/ అసోసియేషన్లు,**

**.............................................................జిల్లా**

**సమ్మె నోటీసు ఇచ్చిన యూనియన్లు / అసోసియేషన్లు**

**BSNLEU, NFTE, SNEA, AIBSNLEA, AIGETOA, FNTO, SEWA BSNL, BTEU, BSNLMS, TEPU, BSNLOA, TOA BSNL, BSNL ATM**